గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు షురూ

- ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి పలువురు
- అనుమతించని పోలీసులు
- కంటతడిపెట్టిన అభ్యర్థులు
- దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు
- పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు
- కేంద్రాలను పరిశీలించిన అధికారులు

పోచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌రెడ్డి

మల్కాజిగిరి సర్కిల్ ప్రశాంత్‌నగర్‌లోని ఫ్రోబెల్స్ గార్డెన్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం వద్ద అభ్యర్థుల సందడి

మేడ్చల్‌లో హాల్‌టికెట్‌నంబర్లను చూసుకుంటున్న అభ్యర్థులు

నేరేడ్‌మెట్ భవన్స్ కళాశాలలో పరీక్షా కేంద్రం వద్ద ఆలస్యంగా రావడంతో ఓ అభ్యర్థినిని గేటు ముందే ఆపేసిన పోలీసులు

మల్కాజిగిరి సర్కిల్ ప్రశాంతనగర్‌లోని ఫ్రోబెల్స్ గార్డెన్ హైస్కూల్‌లో పరీక్ష కేంద్రం వద్ద దివ్యాంగ అభ్యర్థినిని వీల్‌చైర్‌లో లోపలకు తీసుకెళ్తున్న సిబ్బంది

మేడ్చల్, అక్టోబరు 21: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ గౌడవెల్లి గ్రామ పరిధిలోని జ్ఞానాపూర్ హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనే జ్‌మెంట్(హితం), మైసమ్మగూడలోని సెయింట్‌పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష సోమవారం ప్రశాంతంగా జరిగింది. హితం కళాశాలలో 989 మంది,సెయింట్ పీటర్స్‌లో 355 మంది విద్యార్థులు పరీక్ష రాయడానికి ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 12.30 గంటలకు తమహాల్ టిక్కెట్లు, ఐడీ కార్డులను పరిశీలించి అభ్యర్థులను లోపలికి పంపించారు. పరీక్ష రాసేందుకు హాజరైన దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

● **ఘట్‌కేసర్:** ఘట్‌కేసర్,పోచారం పోలీస్‌స్టేషన్ల పరిధిలో మొత్తం 8 పరీక్ష కేంద్రాల్లో 3,696 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా,2,878 మంది హాజరయ్యారు. పోచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రిస్టిన్ ఇంజినీరింగ్ కళాశాల,ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని విబిఐటీ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను సీపీ సుధీర్‌బాబు పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీఐ రాజు,ఘట్‌కేసర్ సీఐ పరుశురాంలు సీపీ వెంట ఉన్నారు.

● **నేరేడ్‌మెట్:** నేరేడ్‌మెట్ భవన్స్ కళాశాలలో గ్రూప్–1 పరీక్ష కేంద్రంలో 513మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 324మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా వచ్చిన వారు కన్నీళ్లు పెట్టుకున్నారు. నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

● **మల్కాజిగిరి:** అల్వాల్ లయోలా కాలేజీలో 920మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 616మంది హాజరైనారు.పరీక్ష కేంద్రం వద్ద అల్వాల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్, మేడ్చల్ డివిజన్ ఏసీపీ వెంకట్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు. మల్కాజిగిరి సర్కిల్ ప్రశాంత్‌నగర్‌లోని ఫ్రోబెల్స్ గార్డెన్ హైస్కూల్‌లో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పా టు చేశారు. కూకట్‌పలికి చెందిన విద్యార్థి మధ్యాహ్నం 1.45గంటలకు పరీక్ష కేంద్రానికి రావడంతో అనుమతించలేదు. దివ్యాంగులకు ప్రత్యేకంగా ట్రై సైకిళ్లతో పాటు సహాయకులను ఏర్పాటు చేశారు. ఫ్రోబెల్స్ గార్డెన్ హైస్కూల్‌లోని రెండు పరీక్ష కేంద్రాలలో 1394మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 990మంది హాజరయ్యారు.ఆరోగ్య సమస్యలు వచ్చిన వారి కోసం మెడికల్ టీంను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఇంటలిజెన్స్ ఏసీపీ రవీందర్, అదనపు పోలీసులు బందో బస్తును నిర్వహించారు.

● **కీసర:** మండల పరిధి చీర్యాల్‌లోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో మొత్తం 936 మంది విద్యార్థులకు గాను 521 మంది పరీక్షకు హాజరయ్యారు. సీఐ వెంకటయ్య పర్యవేక్షణలో భద్రతా ఏర్పాట్లు చేశారు.

● **ఉప్పల్:** ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామంతా పూర్, హబ్సిగూడ ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలను రాచకొండ సీపీ సుధీర్‌బాబు, అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, మల్కాజిగిరి డీసీపీ పద్మజ, డీసీపీ క్రైమ్ అరవింద్ బాబు, డీసీపీ సెప్టీవింగ్ ఉష విశ్వనాథ్, ఏసీపీ చక్రపాణి పరిశీలించారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డి బృందం ప్రత్యేక భద్రత చర్యలు చేపట్టారు. మేఘ డిగ్రీ కళాశాల రామంతాపూర్‌లో 480 మందికి గాను 369 మంది, వాగ్దేవి డిగ్రీ కళాశాల సెంటర్‌లో 456 మందికి గాను 381 మంది, స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో 432 మందికి గాను 355 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రానికి వచ్చిన ఒక అభ్యర్థికి పరీక్ష కేంద్రంలో నంబర్ లేకపోవడంతో అధికారులు తిరిగి పంపించారు.

ఎమ్మెల్యే కేపీ వివేకానందకు జన్మదిన శుభాకాంక్షలు

మేడ్చల్ : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద జన్మదినం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి మేడ్చల్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, భాస్కర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతి

ఉప్పల్: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో హైమాస్ట్ లైటింగ్స్, సిమెంట్ పోల్స్‌ను మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్‌కు కార్పొరేటర్ జె. ప్రభుదాస్ వినతి పత్రం అందజేశారు.

అర్బన్ ఓటరు శాతాన్ని పెంచాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, అధికారులు

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 21: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో అర్బన్ ఓటరు శాతాన్ని పెంచాలని రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఎన్నికల అధికారి,కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఆర్‌డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

కామాక్షిపురంలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్,అక్టోబర్ 21: రామంతాపూర్ డివిజన్‌లోని కామాక్షిపురంలో యూజీడీ వాటర్ లైన్ పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి, అధికారులతో కలిసి పరిశీలించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ నాగమణి,ఏఈ రవీందర్,కిషన్,కాలనీ అధ్యక్షులు దుర్గేశ్,ప్రధాన కార్యదర్శి నారాయణదాసు,రవి,లింగం,సుధాకర్‌చారి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

మౌలాలి డివిజన్‌లో రోడ్ల మరమ్మతు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్

మల్కాజిగిరి, అక్టోబర్ 21: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతశేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం రూ.24లక్షలతో ఎంజే కాలనీ, శ్రామిక్‌నగర్, సాయినాథ్‌పురం, రామకృష్ణస్కూల్ ఆర్కే హెచ్ కాలనీ, గీతనగర్ నగర్ కాలనీల్లో గుంతలు పడిన రోడ్లకు మరమ్మతు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ మధురిమ, మహేందర్, నరేందర్, శ్రీనివాస్, ప్రసాద్‌చౌదరి, శాంతారమ్, దేవానంద్, సాయిబాబా, శ్రీనివాస్ యాదవ్, శివాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమర వీరులకు ఘనంగా నివాళి

ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అమర వీరులకు నివాళులర్పిస్తున్నసీఐ,ఎస్ఐలు,సిబ్బంది

ఘట్‌కేసర్,అక్టోబర్ 21: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోచారం సీఐ బి.రాజువర్మ,ఘట్‌కేసర్ సీఐ పి.పరుశురాం ఆధ్వర్యంలో ఎస్ఐలు,సిబ్బంది పోలీసు అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.కార్యక్రమంలో ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ డీఐ శ్రీనివాస్ ఎస్ఐలు ప్రభాకర్ రెడ్డి,నర్సింహ, శ్రీకాంత్, శేఖర్,సిబ్బంది,పోచారం ఎస్ఐలు బి.నాగార్జున రెడ్డి,ఎం.శివకృష్ణ,ఎ.కృష్ణయ్య, బి.నాగేశ్వరావు,సిబ్బంది ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఉప్పల్, అక్టోబర్ 21 : ఉప్పల్ సర్కిల్ ఐదో మహసభ ఉప్పల్‌లోని లక్ష్మారెడ్డికాలనీ కమ్యూనిటీహాల్‌లో కామ్రేడ్ లక్ష్మీదేవమ్మనగర్‌లో ప్రారంభమైనాయి. ఉప్పల్ నుంచి బీరప్పగడ్డ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సభలకు అధ్యక్ష వర్గంగా మేకల అశోక్‌రెడ్డి, జే.లలిత, వై.వెంకటేశ్వర్లు, ఎండీ.గౌస్ వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ.నరసింహరావు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్రజెండే ఏకైక అజెండా ఉంటుందన్నారు. ప్రజల కోసం ముందుండి పోరాటం చేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేస్తామన్నారు. అనంతరం 12మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సర్కిల్ కార్యదర్శిగా జే.వెంకన్న, కమిటీ సభ్యులుగా ఉపేందర్, లలిత, నాగశేషు, భిష్మాచారి, ఎండీ.గౌస్, ఎం.అశోక్‌రెడ్డి, పెద్దస్వామి, పద్మ, ఉర్మిళ, వెంకటేశ్వర్లు, నాగరాజులను ఎన్నుకున్నారు. మూసీ పరివాహక ప్రాంతం టలో ఇండ్లను కూల్చివేతలకు వ్యతిరేకంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వినోద, రవి, వెంకటేష్, బాలరాజు, బాలయ్య, అంజమ్మ, రాఘవరావు, మధు, నారాయణ, కొమురయ్య,చలపతిరావు,చార్లెస్‌ఉన్నారు.

ప్రజావాణి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న డీఆర్‌ఓ హరిప్రియ,జిల్లా అధికారులు

పీర్జాదిగూడ: మురుగునీటి సమస్యను పరిష్కరించాలంటూ ఫిర్యాదు అందజేస్తున్న అయోధ్యనగర్, సుమారెసిడెన్సీ కాలనీవాసులు

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 21: ప్రజావాణి సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని డీఆర్‌ఓ హరిప్రియ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి 55ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లా అధికారి చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

● **ఉప్పల్:** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో బీరప్పగడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు, సౌత్ ప్రశాంత్‌నగర్ అసోసియేషన్ సభ్యులు తమ కాలనీ సమస్యలపై ఈఈ హరిలాల్‌కు వినతిపత్రం అందించారు.

● **పీర్జాదిగూడ:** పీర్జాదిగూడ కార్పొరేషన్ మొదటి డివిజన్ అయోధ్యనగర్, సుమారెసిడెన్సీ కాలనీలో మురుగునీరు ఏరులై పారడంతో దుర్గంధం, దోమల బెడదతో అనారోగ్యాల బారిన పడుతున్నామని, ఎస్ఎన్‌డీ పనులు పూర్తయ్యే వరకు మురుగునీరు తాత్కాలిక ఏర్పాట్లైన చేసి సమస్యను పరిష్కరించాలని అంటూ కాలనీ వాసులు ప్రజావాణిలో మేయర్ అమర్‌సింగ్, అధికారులకు తమగోడును లిఖితపూర్వకంగా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ కాలనీల్లో ఎదుర్కొంటున్న సమస్యను వారం రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో 15 ఫిర్యాదుల వచ్చాయని అధికారులు తెలిపారు.

● **కాప్రా:** మీర్‌పేట్‌హెచ్‌బి కాలనీ డివిజన్ హెచ్‌బీకాలనీ ఫేజ్ 2లో ఎంఐజీ నివాసాల మధ్య ఉన్న జలమండలికి చెందిన స్థలంలో పిచ్చిమొక్కలు, చెత్తకుప్పల నుంచి విష కీటకాల వల్ల ప్రమాదం పొంచి ఉందని, వాటిని తొలగించాలని హెచ్‌బీకాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే.వెంకటాచారి, అడ్వైజర్ కే.సీ మోహన్ కాప్రాసర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి ప్రజావాణిలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం:ఎమ్మెల్యే

ఏఎస్‌రావునగర్ డివిజన్ త్యాగరాయనగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, అక్టోబర్ 21: ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్ల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ త్యాగరాయనగర్‌లో రూ.30లక్షలతో చేపట్టే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో సమస్యలను తన దృష్టికి తేవాలని,వాటి పరిష్కారం కోసం అవసరమైన అన్ని చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి ఎమ్మెల్యే చేయూత

ఇటీవల నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌లో సీటు సాధించి ఫీజు కోసం ఇబ్బందిపడుతున్న కాప్రాడి విజన్ సాయిబాబానగర్‌కు చెందిన కుంచం నర్సయ్య కుమారుడు గీతాకృష్ణ ఇంటికి వెళ్లి బీఎల్ఆర్ ఎంబీబీఎస్ ఫీజుకు సంబంధించి ట్రస్టు ద్వారా రూ.29వేల చెక్కును ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్వయంగా అందజేసి తన ఔదార్యాన్ని చాటుకు న్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బద్రుద్దీన్, నవీన్‌గౌడ్, కొండల్‌గౌడ్, ఇంద్రయ్య, బంక వెంకటేష్, శ్రీకాంత్‌గౌడ్, ప్రసాద్,మధు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

శామీర్‌పేట, అక్టోబర్ 21 : మరమ్మతుల కారణంగా 33–11 కేవీ లక్ష్మాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ ఐడీఏ లక్ష్మాపూర్ ఫీడర్ల పరిధిలో లక్ష్మాపూర్ గ్రామం, వ్యవసాయ క్షేత్రాలకు మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకట నారాయణ పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మల్కాజిగిరి, అక్టోబర్ 21: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై ఉపేందర్ కథనం ప్రకారం.. విష్ణుపురి కాలనీకి చెందిన చిన్నం శ్రీను(55) పది సంవత్సరాలుగా మద్యానికి బాసిసైనాడు. మద్యం తాగి తరచూ భార్య, కుమారునితో గొడవపడుతున్నాడు. ఆదివారం శ్రీను భార్య నాగమణి ఇండ్లలో పనిచేయడానికి వెళ్లింది. ఉదయం మద్యం మత్తులో శ్రీను గొంతు కోసుకున్నాడు. రక్తపు మడుగులో ఉన్న శ్రీనును కుటుంబ సభ్యులు చికిత్స కోసం గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కమిటీ ఎన్నిక

మేడ్చల్ రూరల్, అక్టోబర్ 21: మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరంలో మాదిగ మహావీర్ సంఘం నూతన కమిటీని సోమవారం ఏర్పాటు చేసుకున్నారు. సంఘం అధ్యక్షుడుగా నర్సింహ, ఉపాధ్యక్షులుగా ఎల్లేష్, సురేందర్, ప్రధాన కార్యదర్శిగా రఘురాం, సంయుక్త కార్యదర్శిగా శ్రీహరి, కోశాధికారులుగా కిరణ్ కుమార్, అశోక్‌లను ఎన్నుకున్నారు.

శ్మశానవాటిక స్థలాన్ని కాపాడాలని గ్రామస్తుల ధర్నా

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 21: బండ్లగూడలో శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని, స్థలాన్ని కాపాడాలని గ్రామస్తులు సోమవారం ధర్నా నిర్వహించారు.ఎన్నో ఏండ్లుగా ఉన్న శ్మశాన వాటిక స్థలాన్ని మోడీ బిల్డర్స్ వారు కబ్జా చేసి రోడ్డు వేసేందుకు యత్నిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపించారు. కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ నాగమణికి, కీసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ధర్నాలో మాజీ సర్పంచ్, కౌన్సిలర్ నానునాయక్, యాదగిరి, నాయకులు ముత్యంగౌడ్, భాస్కర్‌గౌడ్,బాల్‌నర్సింహ, గోవింద్ సింగ్, రాజు ముదిరాజ్, తిరుపతిరెడ్డి, సాయి గౌడ, వేణుగోపాల్ రెడ్డి, జగన్‌సింగ్ పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న గ్రామస్తులు

క్రీడలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్

విద్యార్థులను అభినందిస్తున్న హనుమంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జంగారెడ్డి

శామీర్‌పేట,అక్టోబర్ 21: విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని టీఆర్ఎస్ఎంఏ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గోనే హనుమంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అండర్–18 జూనియర్స్ విభాగంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జట్టుకు తూంకుంట శ్రీ విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాలకు చెందిన మజ్జి సాయికుమార్, బొమ్మ బన్నీలు ఎంపికైనట్లు వివరించారు. ఆ విద్యార్థులను సోమవారం పాఠశాల ప్రాంగణంలో అభినందించారు. ఎంపికైన వీరు సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే శిక్షణ శిబిరంలో ఈ రోజుల నుంచి పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జంగారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, అక్టోబర్ 21: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి సోమవారం పంచామృతాలతో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ ఏర్పాట్లు చేశారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉద్యోగులు

ఉప్పల్, అక్టోబర్ 21: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తామని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.బొయ కుమార్ అన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా పలువురు ఉద్యోగులు సోమవారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరేష్‌కుమార్, సుధాకర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కీసర:కీసరలో మొరుగు నర్సింహ అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం ఉదయం వారి ఇంటికి గుర్రం శ్రీధర్‌రెడ్డి, బెలిదే రమేశ్‌గుప్త వెళ్లిఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.15వేల ఆర్థిక సాయం అందజేశారు.

కీసరగుట్టలో స్వచ్ఛతా హీ సేవా

కీసర, అక్టోబర్ 21: కీసరగుట్టలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని శ్రీనిధి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ యూనిట్ నిర్వహించారు. మొత్తం 40 మంది వలంటీర్లు కీసరగుట్ట పరిసరాలను పరిశుభ్రం చేశారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివారెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రీతీ జీవన్, ఎన్ఎస్ఎస్ నిర్వాహకులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనిధి కళాశాల విద్యార్థులు

వ్యాయామ ఉపాధ్యాయుడికి టీచర్స్ ఎక్సలెన్సీ అవార్డు

దాసుకు టీచర్స్ ఎక్సలెన్సీ అవార్డు అందజేసి సన్మానిస్తున్న పద్మశ్రీఅవార్డు గ్రహీత సోమలాల్, కమలాకర్

రామంతాపూర్,అక్టోబర్ 21 : వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మందస్వామి దాసుకు అంతర్జాతీయ టీచర్స్ డే సందర్భంగా నగరంలోని బిర్లాప్లానిటోరియం ఆడిటోరియంలో స్కైలైఫ్ ఫౌండేషన్,శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ప్రముఖ పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమలాల్‌నాయక్ చేతుల మీదుగా టీచర్స్ ఎక్సలెన్సీ అవార్డును ప్రదానం చేసి శాలువాతో ఘనంగా సన్మానించి మెమోంటో ప్రదానం చేశారు. 28 సంవత్సరాలుగా విద్యార్థుల అభ్యున్నతికి దాసు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ అవార్డు తమకు రావడం చాలా సంతోషంగా ఉందని దాసు అన్నారు. ఈ సందర్భంగా అవార్డు అందించిన వారికి దాసు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో శారదాఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పట్నం కమలాకర్,స్కైలైఫ్ ఫౌండేషన్ నిర్వాహకులు పసులేటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన నీటితోనే ఆరోగ్యకర సమాజం నిర్మాణం

జవహర్‌నగర్, అక్టోబర్ 21: నాణ్యమైన నీటితోనే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని, పట్టణ నీటి నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి నీటి ఎద్దడి లేకుండా కృషి చేద్దామని భారత ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు మిహిర్ షా అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని హైదరాబాద్ బిట్స్ ఫిలానీ క్యాంపస్‌లో బిట్స్ ఫిలానీ, అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం కోయంబత్తూర్ సహకారంతో పట్టణ నీటి నిర్వహణపై అంతర్జాతీయ సదస్సును సోమవారం నిర్వహించారు. అనంతరం డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భారతదేశం ప్రయోజిత ప్రాజెక్ట్‌లో భాగంగా సస్టైనబుల్ అర్బన్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో బిట్స్ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ సౌమ్యో ముఖర్జీ, ఎలిసబెత్ గ్రోహ్మన్, మనీష్‌శర్మ, శశిధర్, మిథున్‌లాల్ కాసన్, బిట్స్ ఫిలానీ ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం


జాని అలియాస్ దినేశ్(ఫైల్)

జవహర్‌నగర్, అక్టోబర్ 21: యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి కాకూర్‌లో జరిగింది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... కౌకూర్ ప్రాంతంలోని బార్లాపేట్‌లో బొడ్డు సులోచన, భర్త, కుమారుడు,కుమార్తెతో కలిసి నివాసముంటుంది. కుమారుడు బొడ్డు జాని అలియాస్ దినేశ్(20) ఏం పనిచేయడం లేదని తల్లి మందలించింది. కోపంతో అలిగిన జాని ఈనెల 20న ఫోన్ ఇంట్లోనే పెట్టి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో జాని అలియాస్ దినేశ్ ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. తల్లి సులోచన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.